# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 323, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -27 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు


సంప్రదించండి: 9398 15 6948


## భారత్ ఆదర్శం.. అమెరికా ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు- ట్రంప్



న్యూఢిల్లీ : : డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చే పట్టినప్పట్నుంచి దూకుడుగా నిర్ణ యాలు తీసు కుంటున్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులకు రెడీ అయ్యారు. ఇప్పట్నుంచి ఓటు నమోదు కోసం పౌరసత్వం రుజువు చూపించడం తప్పనిసరి చేశారు.

## చెట్లు నరికివేయడం మనుషులను చంపడం కంటే దారుణం- సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ : : పెద్ద సంఖ్యలో చెట్లను నరికి వేయడం మనుషులను చంపడం కంటే దారు ణమని సుప్రీంకోర్టు పేర్కొంది. చట్ట విరు ద్ధంగా నరికివేయబడిన ప్రతి చెట్టుకు రూ. లక్ష చొప్పున జరిమానా విధించింది. ఎలాంటి అను మతులు తీసు కోకుండా తాజ్ ట్రెపీ జియం జోన్ లో ఏకంగా 454 చెట్లను నరికి వేయ డంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.

## గత పదేళ్లలో రెండింతలు పెరిగిన భారత జీడీపీ




న్యూఢిల్లీ : గడిచిన పదేళ్ల కాలంలో భారత స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ) రెండింతలు పెరిగిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) తెలిపింది. ప్రస్తుత ధరల ప్రకారం, 2015లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. 2025 చివరి నాటికి ఇది 4.27 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని మిగతా..2లో




# ఆన్‌లైన్ బెట్టింగ్ పై ఉక్కుపాదం

## ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ వ్యవహారంపై 'సిట్' ఏర్పాటు..

అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుంది? 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నాం. అప్పుడే మీకు అంత అసహనం ఎందుకు..?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి

హైదరాబాద్ : గేమింగ్, బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై మాజీ మంత్రి హరీశ్ రావు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం 2021లో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల




సీఎం రేవంత్ రెడ్డి ఆన్ లైన్ యాప్స్, ఆన్ లైన్ రమ్మీ, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ బెట్టింగ్ గేమ్స్ పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . శాసనసభలో మాట్లాడిన ఆయన... కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని వ్యాఖ్యానించారు

రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆన్‌లైన్ రమ్మీ వంటి ఇతర గేమ్‌ల మిగతా..2లో

- ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- 2021లో నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదన్న ముఖ్యమంత్రి
- బెట్టింగ్ యాప్‌ల ఘటనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్న రేవంత్ రెడ్డి
- బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది
- ఆ భూమిలో గుంట నక్కలు ఉన్నాయి. ఆ గుంట నక్కలకి గుణపాఠం చెప్తాం.

## మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన




- ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి
- కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న మంత్రి
- ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక ఎదురుదెబ్బ అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ :మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన విజిలెన్స్ నివేదిక అందినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక అందిన వెంటనే మరమ్మతులపై దృష్టి సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లేవనెత్తిన మిగతా..2లో

## అసెంబ్లీలో కేటీఆర్ వర్సెస్ భట్టి - 30 శాతం కమీషన్ల కామెంట్స్ పై దుమారం




హైదరాబాద్ : : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో సభలో గందరగోళం నెలకొంది. కేటీఆర్ వ్యాఖ్యలను డిప్యూటీ సీఎం భట్టి తీవ్రంగా ఖండించారు. సభలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు.

అసెంబ్లీలో భట్టి వర్సెస్ కేటీఆర్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా సాగుతున్నాయి. ఇవాళ సభలో మాట్లాడిన కేటీఆర్... కాంగ్రెస్ నేతలను ఉద్దేశిస్తూ మిగతా..2లో

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం




అమరావతి : ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్ కేసులు సంచలనం రేపుతోన్న విషయం తెలిసిందే. బెట్టింగ్‌లకు బానిసై

ఎంతో మంది తమ జీవి తాలను నాశనం చేసు కుంటు న్నారు. ఈ యాప్‌లను సినీ నటులు, యూట్యూబర్లు, క్రీడా కారులు ప్రమోట్ చేస్తుండటంతో మిగతా..2లో

## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు మార్చి 31 వరకే అవకాశం: మంత్రి నాదెండ్ల మనోహర్





- ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్న మంత్రి నాదెండ్ల
- ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు
- ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారన్న మంత్రి

# తలసరి ఆదాయంలో ఆ జిల్లా ఫస్ట్...





కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని 6 జిల్లాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోం
- కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్‌ను సీఎం సేకరించారు.
- పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలి
- ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడింది

అమరావతి : ఏపీ లో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. రెండో రోజు కొనసాగుతోన్న కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని 6 జిల్లాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్‌ను సీఎం సేకరించారు. ఈ క్రమంలో జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి మిగతా..2లో


## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది



- పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు
- బ్రిడ్జ్ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్
- నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. మిగతా..2లో

## ఈ ఏడాది దంచికొట్టనున్న ఎండలు.. వాయవ్య భారతంలో రెట్టింపు కానున్న హీట్ వేవ్ డేస్..!



న్యూఢిల్లీ : దేశంలో ఈ ఏడాది కూడా ఎండలు దంచికొడుతాయని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా వాయవ్య భారతదేశం లో ఎండలు మండిపోనున్నాయని తెలిపింది. నార్తవెస్ట్ ఇండియాలో ప్రతి ఏడాది అత్యంత వేడి రోజులు నమోదవుతాయని, ఈ ఏడాది వేడి రోజుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని, అంటే 10 నుంచి 12 హీట్ వేవ్ డేస్ నమోదు కావచ్చని ఐఎండీ అంచనా వేసింది. వేడి రోజులు ఎక్కువగా నమోదవుతాయంటే మిగతా..2లో

## పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఏకగ్రీవం.. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు: సీతక్క



హైదరాబాద్ : అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఇవాళ పంచాయతీరాజ్ సవరణ బిల్లును ఏకగ్రీవంగా తెలం గాణ శాసనమండలి ఆమోదించింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ఈ బిల్లుపై చాలా మంది సభ్యులు విలువైన సూచనలు చేశారని, ఈ బిల్లులో లేని అం శాలను సభ్యులు ప్రస్తావించారని తెలిపారు.

## భారత్ ఆదర్శం.. అమెరికా
## ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు- ట్రంప్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై ట్రంప్ సంతకాలు చేశారు. కొత్తనియమాలకు సంబంధించి భారత్, బ్రెజిల్ వంటి దేశాలను ఆయన ఉదాహరణగా చూపించారు. "ఆధునిక, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రాథమిక, అవసరమైన నిబంధనలను అమలు చేయడంలో యూఎస్ విఫలమైంది. ఉదాహరణకు.. భారత్ , బ్రెజిల్ వంటి దేశాలు ఓటరు గుర్తింపును బయోమెట్రిక్ డేటాబేస్‌తో అనుసంధానిస్తున్నాయి. కానీ, అమెరికా మాత్రం పౌరసత్వం కోసం స్వీయ ధ్రువీకరణపై ఆధారపడుతోంది. జర్మనీ, కెనడా వంటి దేశాలు ఓట్లను లెక్కించేటప్పుడు పేపర్ బ్యాలెట్ల పద్ధతిని పాటిస్తున్నాయి. మన ఎన్నికల ప్రక్రియలో మాత్రం చాలా లోపాలు ఉన్నాయి. డెన్మార్క్, స్వీడన్ వంటి దేశాలు మెయిల్-ఇన్ ఓటింగ్‌ను వ్యక్తిగతంగా ఓటు వేయలేని వారికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. ఆ దేశాలు పోస్ట్‌మార్క్ తేదీతో సంబంధం లేకుండా ఆలస్యంగా వచ్చిన ఓట్లను లెక్కించవు" అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇకపై అమెరికా పౌరసత్వం చూపించాల్సిందే..

ట్రంప్ తీసుకొచ్చిన కొత్త ఆర్డర్ల ప్రకారం.. ఇకపై ఓటర్లు తప్పనిసరిగా తమ అమెరికా పౌరసత్వాన్ని గుర్తింపుగా చూపించాల్సి ఉంటుంది. అంటే, యూఎస్ పాస్‌పోర్ట్ లేదా జనన ధ్రువీకరణ పత్రాన్ని రుజువుగా చూపించాలి. దీంతో పాటు ఎన్నికల ప్రక్రియలో మరిన్ని కఠిన నిబంధనలను ట్రంప్ తీసుకొస్తున్నారు. ఎన్నికల సమయంలో అమెరికా పౌరులు కానీ వ్యక్తులు విరాళాలు ఇవ్వకుండా నిషేధం విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఎన్నికల రోజు నాటికి వచ్చే మెయిల్ ఓట్లను మాత్రమే లెక్కించాలని తెలిపారు. ప్రస్తుతం అమెరికాలో చాలామంది అధికారులు ఎన్నికల రోజు తర్వాత వచ్చిన బ్యాలెట్ లేదా మెయిల్ ఓట్లను కూడా అంగీకరిస్తున్నారు. ఎన్నికల సమగ్రతను కాపాడటానికి ఓటింగ్ వ్యవస్థల కోసం దాని మార్గదర్శకాలను సవరించాలని ఎన్నికల సహాయ కమిషన్‌ను ఆదేశించారు. ఇకపోతే, 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాతే ఎన్నికల విధానంపై ట్రంప్ అనేక సందేహాలు లేవనెత్తారు. ప్రస్తుతం, ఆ లోపాలు తొలగించేలా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను తెచ్చారు.

## చెట్లు నరికివేయడం
## మనుషులను చంపడం కంటే దారుణం- సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

ఈ విషయంలో మధురకు చెందిన దాల్మియా ఫార్మ్స్ కంపెనీ యాజమాన్యంపై తీవ్రంగా మండిపడింది. కొట్టేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనం నెలకొల్పాలంటే కనీసం వందేళ్లు పడుతుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పర్యావరణానికి హాని కలిగించే వారి విషయంలో ఎలాంటి జాలి, దయ చూపాల్సిన అవసరం లేదని జస్టిస్‌లు అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. చెట్ల నరికివేతకు పాల్పడిన దాల్మియా ఫార్మ్స్ యజమానికి భారీ మొత్తంలో జరిమానా విధించింది. నరికివేసిన 454 చెట్లకుగాను ఒక్కో చెట్టుకు లక్ష రూపాయల చొప్పున ఫైన్ విధిస్తూ తీర్పు వెలువరించింది.

సుప్రీంకోర్టు ఆదేశాలు

అదేవిధంగా తాజ్ ట్రెపీజియం జోన్ సమీపంలో మొక్కల పెంపకం చేపట్టాలని నిందితుడికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శిక్ష తగ్గించాలని నిందితుడి తరఫున లాయర్ కోరగా.. కోర్టు అందుకు ఒప్పుకోలేదు. 2019లో ఇచ్చిన ఆదేశాలను ఈ సందర్భంగా కోర్టు గుర్తుచేసింది. తాజ్ ట్రెపీజియం జోన్ పరిధిలో అటవీ ప్రాంతం కానిచోట, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోని భూముల్లో చెట్ల నరికివేతకు అనుమతి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని తీర్పు సందర్భంగా గుర్తుచేసింది.

## గత పదేళ్లలో రెండింతలు పెరిగిన భారత జీడీపీ

మొదటి పేజీ తరువాయి

ఐఎంఎఫ్ తాజా గణాంకాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ప్రస్తుత ఏడాదికి దేశ జీడీపీ వృద్ధి రేటు 6.5 శాతంగా ఉందని పేర్కొంది. ఇది దేశ ఆర్థికవ్యవస్థ స్థిరమైన, సమర్థవంతమైన వృద్ధిని సూచిస్తుంది. 2025-26 మూడో త్రైమాసికం నాటికి భారత్ జపాన్‌ను అధిగమించవచ్చని ఐఎంఎఫ్ అభిప్రాయపడింది. గత దశాబ్దంలో భారత ఆర్థిక వృద్ధి అనేక ప్రధాన ప్రపంచ ఆర్థికవ్యవస్థలను అధిగమించింది. సమీక్షించిన కాలంలో భారత జీడీపీ 105 శాతం పెరిగితే, యూఎస్ 66 శాతం, చైనా 44 శాతం వృద్ధిని సాధించాయి. జర్మనీ, ఫ్రాన్స్, యూకే వంటి ఇతర అభివృద్ధి చెందిన దేశాలు చాలా తక్కువ వృద్ధి రేటును నమోదు చేశాయి. ప్రస్తుతం జపాన్ జీడీపీ 4.4 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. 2027 నాటికి దాన్ని అధిగమించి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరిస్తుంది.

భారత వృద్ధిలో కీలక మైలురాళ్లు:

2007లో, భారత్ మొదటి 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ మార్కును చేరుకుంది. దీనికి 60 సంవత్సరాలు పట్టి ంది. 2014 నాటికి, జీడీపీ 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. కొవిడ్-19 మహమ్మారి ప్రభావం ఉన్నప్పటికీ, భారత్ 2021లో 3 ట్రిలియన్ డాలర్లను దాటింది. ఆ తర్వాత, 3 ట్రిలియన్ డాలర్ల నుంచి 4 ట్రిలి యన్ డాల ర్లకు చేరుకోవడానికి భారత్‌కు కేవలం నాలుగేళ్లు పట్టింది. ఈ వేగంతో, భారత ఆర్థికవ్యవస్థ ప్రతి ఏడాదిన్నరకు 1 ట్రిలియన్ డాలర్లను జోడిస్తుంది. తద్వారా 2032 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారవచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ప్రస్తుతం, అమెరికా జీడీపీ 30.3 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా కొనసాగుతోంది. చైనా 19.5 ట్రిలియన్ డాలర్లతో రెండవ స్థానంలో ఉంది. భారత్ వేగ వంత మైన వృద్ధి కొనసాగిస్తే, రాబోయే దశాబ్దంలో ఈ రెండు ఆర్థిక దిగ్గజాలతో పోటీ పడగలదని ఐఎంఎఫ్ పేర్కొంది.

## మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం
## ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ పేర్కొన్నప్పటికీ, నిర్మాణంలో సీకెంట్ పైల్స్ ఉపయోగించారని తెలిపారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే తాను స్వయంగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు రోజుల క్రితం పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు.ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తాత్కాలిక అవరోధమని, దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

### ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ఎంతోమంది వీటికి ఆకర్షితులై.. బానిసలుగా మారుతున్నారు. సరదాగా మొదలై ఆ తర్వాత వీటికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. చివరకు ఆ అప్పులు తీర్చలేక ఎందరో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇక ఒక్కసారి ఈ బెట్టింగ్ వలలో చిక్కుకున్నారంటే.. ఇక బయట పడటం కష్టమే. అయితే రీసెంట్‌గా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన పలువురు సెలబ్రిటీలు కేసులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆన్‌లైన్ బెట్టింగ్ పై ఉక్కుపాదం మోపుతామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్‌ల నియంత్రణకు ప్రత్యేక చట్టాం చేయాలని.. మనం తీసుకునే నిర్ణయాలు ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ ను పూర్తిగా అరికట్టేలా ఉండాలని సీఎం సూచించారు.రాష్ట్రంలో ఆర్థిక నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. కొందరు వ్యక్తులు డబ్బు కోసం ఎంతటి నేరానికైన పాల్పడుతున్నారని అన్నారు. ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఏపీలో గంజాయి సాగు, నేరాలు తగ్గాయని తెలిపారు. ఈ క్రమంలో నేరాలను తగ్గించేందుకు పోలీసులు టెక్నాలజీని వాడుకోవాలని పేర్కొన్నారు. ఈ తరుణంలో నేరాల నియంత్రణకు ప్రజల సహకారం కూడా తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

మొదటి పేజీ తరువాయి



నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పందిస్తూ... తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జ నార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# తలసరి ఆదాయంలో ఆ జిల్లా ఫస్ట్...

మొదటి పేజీ తరువాయి



నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసే వారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు సూచించారు.

## అసెంబ్లీలో కేటీఆర్ వర్సెస్ భట్టి
## - 30 శాతం కమీషన్ల కామెంట్స్ పై దుమారం

మొదటి పేజీ తరువాయి

సీరియస్ కామెంట్స్ చేశారు. పనులు కావాలంటే 30 శాతం కమీషన్లు అడుగుతున్నారనే ప్రచారం జరుగుతోందని... ఇదే విషయాన్ని పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెప్పారని వ్యాఖ్యానించారు. 20 శాతం కమీషన్లు అంటూ కాంట్రాక్టర్లు ఆందోళన చేస్తున్న విషయాన్ని సభలో గుర్తు చేశారు. ఇదే సమయంలో ఓటుకు నోటు, పీసీసీ అధ్యక్ష పదవి కొనుగోలు చేశారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సభలో గందరగోళం నెలకొంది. 30 శాతం కమీషన్లు అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము విలువలు లేని రాజకీయాలు చేయడం లేదని... సభలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ కేటీఆర్ ను ఉద్దేశిస్తూ ఫైర్ అయ్యారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని... అలాంటి వాళ్లు మాపై నిందలు వేయటమేంటని ప్రశ్నించారు. 30 శాతం కమీషన్ అని అడ్డగోలుగా మాట్లాడితే ఎలా అని భట్టి నిలదీశారు. దమ్ముంటే కేటీఆర్ నిరూపించాలని... తక్షణమే సభలో క్షమపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడటంతో... 30 శాతం కమీషన్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

బీఆర్ఎస్ సభ్యుల నిరసన..

సచివాలయంలో కమీషన్లపై, కాంట్రాక్టర్ల ధర్నా గురించి మాట్లాడిన కేటీఆర్ పై భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి అంటూ అనుచితంగా వ్యాఖ్యాలు చేయటాన్ని తప్పుబడుతున్నట్లు చెప్పారు. భట్టి వాఖ్యలపైన క్షమాపణకు డిమాండ్ చేశారు.భట్టి విక్రమార్క వెంటనే తన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని.. క్షమాపణ చెప్పాలని సభలో ఆందోళన చేపట్టారు. "వద్దురా నాయనా 20 పర్సంట్ పాలన" అంటూ... ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద ఎమ్మెల్యేల నిరసన చేపట్టారు. సభ నుంచి వాకౌట్ చేసిన సభ్యులు.. ఆందోళన చేపట్టారు.

### తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు
### మార్చి 31 వరకే అవకాశం: మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి : ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్నారు. కాగా, ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల తెలిపారు.

ఏపీలో సూపర్ సిక్స్ హామీ నిలబెట్టుకుంటున్న కూటమి సర్కార్

2024 నవంబర్ 01న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం-2 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి తెలిపారు. దీపం-2 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయన్నారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దీపం-2 పథకం రూపొందించాయని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ చేయడం జరుగుతుంది. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.

ప్రతి ఏడాది :-

ఏప్రిల్-జూలై (01),,ఆగష్టు-నవంబర్ (01) ,డిసెంబర్-మార్చి (01) ,మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు 1)ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం,2) రేషన్ కార్డ్,3) ఆధార్ కార్డు ,4). ఆధార్ కార్డుతో రైస్ కార్డు అనుసంధానం అయి ఉండాలి. ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు.

### ఈ ఏడాది దంచికొట్టనున్న ఎండలు..
### వాయవ్య భారతంలో రెట్టింపు కానున్న హీట్ వేవ్ డేస్..!

మొదటి పేజీ తరువాయి

సీజన్ మొత్తం వేడి వాతావరణం ఉంటుందని అర్థం కాదని, ఆయా హీట్ వేవ్ డేస్‌లో మాత్రమే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ శాస్త్రవేత్త సోమా సేన్ రాయ్ చెప్పారు. అయితే 2024 కంటే ఇప్పుడు ఎండలు ఎక్కువగా ఉండనున్నాయా అన్న ప్రశ్నకు ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. 2024 సంవత్సరం భారతదేశ చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా రికార్డుల్లోకి ఎక్కింది. గత ఏడాది దేశంలో 554 అత్యంత వేడి రోజులు నమోదయ్యాయి. అదేవిధంగా ఈ వేసవిలో దేశంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటె తక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రతలు, సాధారణం కంటే ఎక్కువ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం కూడా ఉన్నదని ఐఎండీ అంచనా వేసింది. రాగల నాలుగైదు రోజుల్లో ఉత్తర భారతదేశంలో ఎండల తీవ్రత పెరగనుందని, దేశ రాజధాని ఢిల్లీ దాని పరిసర రాష్ట్రాల్లో ఒకటి నుంచి రెండు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని ఐఎండీ తెలిపింది.ద

## పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఏకగ్రీవం..
## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు: సీతక్క

మొదటి పేజీ తరువాయి



సభ్యులు ప్రతిపాదనలు పంపితే పరిశీలిస్తామన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు షెడ్యూల్ ఏరియాలో గుర్తించారని, ఆ చట్టాన్ని 1/70 గా పిలుస్తారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పించేందుకు, అభివృద్ధి జరిగేందుకు 1/70 చట్టం కృషి చేస్తుందని వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వులు మేరకు ఏజెన్సీ గ్రామాలను గుర్తించారని అన్నారు. ఆ చట్టం అమలులో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. మాకు మున్సిపాలిటీ కావాలని ఎన్నో గ్రామల ప్రజలు అడుగుతున్నారని అన్నారు. మున్సిపాలిటీలు అయితే డెవలప్ అయితామని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా కేంద్రం అయినా.. మున్సిపాలిటీ చేయలేదని, కానీ ఇప్పుడు మనం ములుగును మున్సిపాలిటీగా చేసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయం, కలెక్టర్లు పంపిన ప్రతిపాదనల ఆధారంగా మున్సిపాలిటీలుగా అప్డేట్ చేస్తున్నామని చెప్పారు. చాలా మండలాల్లోని గ్రామాలను ఇతర జిల్లాల్లో కలిపారని, స్థానిక ఎన్నికల సందర్భంగా ఎన్నో గందరగోళాలు తలెత్తుతున్నాయని అన్నారు. కొన్ని గ్రామాలు ఒక మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నాయని, రెవెన్యూ పరిధి వేరే మండలంలో ఉంటుందన్నారు. ఆ సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తేయాలని అడుగుతున్నారు.. క్యాబినెట్, సీఎంతో చర్చిస్తామని స్పష్టం చేశారు. కొత్త గ్రామపంచాయతీలలో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని కొందరు సభ్యులు ప్రస్తావించారని, వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మన ఆమోదించుకున్నామని, కేంద్రం ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయని, అన్ని పార్టీలు కేంద్రం మీద ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ పై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారించామని, దీని వలన సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటే చాలామందిని విచారణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు ప్రభుత్వానికి అన్ని అధికారాలు కావాలని, ఈ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరిపేందుకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారికి విధించే శిక్షను పెంచేందుకు వచ్చే సమావేశాల్లో సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి అన్నారు.

ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ వ్యవహారంపై 'సిట్' ఏర్పాటు.. త్వరలోనే చట్ట సవరణ - సీఎం రేవంత్ ప్రకటన

ఆన్ లైన్ యాప్స్, బెట్టింగ్స్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ తరహా గేమ్స్ పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. త్వరలోనే చట్టాన్ని కూడా సవరించబోతున్నట్లు పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి

ఆన్ లైన్ యాప్స్, ఆన్ లైన్ రమ్మీ, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ బెట్టింగ్ గేమ్స్ పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇవాళ శాసనసభలో మాట్లాడిన ఆయన%ొ% కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని వ్యాఖ్యానించారు. పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు.

చట్ట సవరణ చేస్తాం - సీఎం రేవంత్

"ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉంది. వ్యసనాలకు తెలంగాణలో తావులేదు.గతంలో బెట్టింగ్ వ్యవహారాలను నియంత్రించేందుకు చట్టం తీసుకువచ్చారు. ఇందులో శిక్ష కాలం సమయం తక్కువగా ఉంది. వచ్చే శాసనసభ సమావేశాల్లో చట్ట సవరణ చేస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

అంత అసహనం ఎందుకు..?

"రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్నసంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో



అందరికీ తెలుసు. బాధితులపై సానుభూతితో ఉండి%ొ%నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలి. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుదేశాన్ని ఆపాదిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని దురుద్దేశంతో మాట్లాడుతున్నారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉంది. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదు.అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుంది? 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నాం. అప్పుడే మీకు అంత అసహనం ఎందుకు..?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి. మీరు హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావు.. ఎన్నికలు వచ్చేది 2028లోనే. బీఆర్ఎస్ లో వాళ్ల మధ్య పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తల నొప్పిగా మారుతోంది. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తా. గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా.. ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తాం. మొన్న పద్మారావు గారు తన నియోజకవర్గంలో సమస్యలపై కలిశారు%ొ% వెంటనే ఆదేశాలు ఇచ్చాం. మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు. మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదు. డాంబికాలతో మేం బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదు 95 శాతం మేం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిజం కాబోతుంది" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఆ భూమితో HCU కు సంబంధం లేదు...

"25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు. ఆ భూమిలో గుంట నక్కలు ఉన్నాయి. ఆ గుంట నక్కలకి గుణపాఠం చెప్తాం. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నాం " అని సీఎం ప్రకటన చేశారు. "హరీష్ రావును సూటిగా అడుగుతున్నా... రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా? రేడియల్ రోడ్లు వేయాలా వద్దా? ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా? కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్ లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు? ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిది? మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నాం.. మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం. మీ కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోం. అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి. పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప.. ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదు" అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఉపఎన్నికలు రావు - సీఎం రేవంత్ రెడ్డి

"మల్లన్న సాగర్ లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో %ొ%కేసులు వేయించింది వాళ్లే, పార్టీలో చేర్చుకున్నది వాళ్లే. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా.. ఉప ఎన్నికలు రాలేదు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి..? గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు.. ఏ ఉప ఎన్నికలు రావు. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు., మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే. ప్రతిపక్షానికి మేం సూచన చేస్తున్నాం. మీ పై మాకు ద్వేషం లేదు.. ప్రజలు మిమ్మల్ని ఎప్పుడో శిక్షించారు. ఇక మీపై మాకు కోపం ఎందుకుని ఉంటుంది? ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వండి" అంటూ సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# ఛత్తీస్‌గఢ్‌లోఎన్‌కౌంటర్ వరంగల్ వాసి సుధాకర్ మృతి

## ఇతనిపై రూ.25 లక్షల రివార్డ్.. ఇద్దరు అంగరక్షకుల ఎన్‌కౌంటర్

## మరో ఇద్దరు మృతిచెందినట్లు అనుమానాలు



స్టేట్ బ్యూరో, హైదరాబాద్ సిటీ: ( జనం రిపోర్టర్ ) : దండకారణ్యంలో మారోమారు తుపాకీ గర్జించింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళి అలియాస్ అంకేశ్వరపు సారయ్య ఉన్నారు. 55 ఏళ్ల వయసున్న సారయ్య స్వస్థలం తెలంగాణలోని వరంగల్ జిల్లా కాజీపేట మండలం తరలాపల్లి. సారయ్య అంగరక్షకులు పండ్రు ఆత్రా, మన్ను బర్సా కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. మరో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారనే ప్రచారం జరుగుతున్నా.. పోలీసులు నిర్ధారించలేదు. అయితే.. సారయ్య, పండ్రు, మన్ను మృతదేహాలు మాత్రమే లభ్యమైనట్లు తెలిపారు. రెండు జిల్లాలకు చెందిన సుమారు 500 మంది డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించిన సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని, ఘటనాస్థలి నుంచి ఇన్సాస్, 303 రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు దంతేవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్ వెల్లడించారు. సుధాకర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో 100 మంది నక్సల్స్ మృతిచెందినట్లు వివరించారు.

### వ్యవసాయ కూలి నుంచి..

సారయ్య పదో తరగతి వరకు చదివి.. కొంతకాలం వ్యవసాయ కూలీగా, బావులు తవ్వే కార్మికుడిగా పనిచేశారు. అంకేశ్వరపు ఎల్లమ్మ, వెంకటయ్య దంపతులకు సారయ్య పెద్ద కుమారుడు. ఆయనకు ఒక తమ్ముడు, ఒక చెల్లి ఉన్నారు. వరంగల్ జిల్లా ఐనవోలు మండలం కొండపర్తి ప్రభుత్వ పాఠశాలలో 1982-83లో పదోతరగతి పూర్తిచేసిన సారయ్య ర్యాడికల్ స్టూడెంట్స్ యూనియన్(ఆర్ఎస్‌యూ)లో చురుకుగా పాల్గొనేవారు. గ్రా మంలో సారా వ్యతిరేక ఉద్యమం, కూలీల కోసం 'చేసిన పనికి తగిన కూలీ' వంటి అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేసేవారు. భూస్వాముల భూముల్లో ఎర్రజెండాలు పాతి.. 'దున్నే వాడిదే భూమి' అని ఉద్యమించారని అతని బాల్య స్నేహితులు గుర్తుచేసుకుంటున్నారు. నక్సల్స్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణలతో పోలీసులు సారయ్యను 1985లో అరెస్టు చేశారు. 1986లో జైలు నుంచి విడుదలయ్యాక.. వ్యవసాయ కూ లీగా.. బావులు తవ్వే కార్మికుడిగా పనిచేవారు. 1991లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆయన సమాచారం కుటుంబ సభ్యులకు తెలియదు. సారయ్య తన సొంత గ్రామానికి తిరిగి రాలేదు. చనిపోయే వరకు కూడా ఆయన బ్రహ్మచారిగా ఉన్నారని.. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగి.. దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడిగా సేవలందించారని తెలుస్తోంది. సారయ్య మరణ వార్తతో తరాలపల్లిలో విషా దం నెలకొంది. సారయ్య తండ్రి నాలుగేళ్ల క్రితం, తల్లి మూడేళ్ల క్రితం కన్నుమూశారని గ్రామస్థులు చెప్పారు.

## ఓపెన్ హౌస్ సైన్స్ ఫేర్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న పావుశెట్టి శ్రీధర్




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్‌పర్తి 66వ డివిజన్ పరిధిలోని నేతాజీ శిశు మందిర్ హై స్కూల్ లో కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్ మరియు ప్రిన్సిపల్ శ్రీవాణి గార్ల ఆద్వర్యం లొ నిర్వహించిన ఓపెన్ హౌస్ సైన్స్ ఫేర్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న ఎంఈఓ రాజి రెడ్డి వారితో పాటు 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ మరియు యూత్ అధ్యక్షుడు వల్లల శ్రీకాంత్ హాజరై అనంతరంశ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు చేసిన సైన్స్ ఫేర్ ఆక్టివిటీస్ చూసి వాటి గురించి తెలుసుకొని ఈ కాలం విద్యార్థులకు ఇలాంటి సైన్స్ ఫేర్ ప్రోగ్రామ్ ఎంతో అవసరం అని వారి టాలెంట్ నీ గుర్తించాలి అని ఈ కార్యక్రమం నిర్వహించినందుకు విద్యార్థులను మరియు కరస్పాండెంట్ ప్రిన్సిపల్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బండి రజినిని పరమార్శించిన ఆరూరి రమేష్



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండలం లోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు డా' బండి రజనీ కుమార్ తల్లి గారైన బండి సారమ్మ మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి



పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, వారి వెంట హసన్ పర్తి మాజీ జెడ్పిటిసి కొత్తకొండ సుభాష్ గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి రేణు కుంట్ల సునీత, అంచూరి విజయ్ కుమార్, జక్కు రమేష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ బొల్ల వేణి రాణీ రాజు,మాజీ ఎంపిటిసి ఆకుల ఇంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ బుర్ర రంజిత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కాందారి కిషన్,బి ఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు

## మక్తల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం .. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి




మక్తల్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సీనియర్ నేతలు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్ బి.చంద్రకాంత్ గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకోవాలని, అందుకు తగినట్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులు ఇప్పటినుంచి సంసిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనట్టుగా అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందేందుకు చర్యలు చేపడుతుందని అన్నారు. గత పదేళ్ళలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందాయని తెలిపారు. ప్రతి బూత్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి, పార్టీ బలోపేతం దిశగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించడం జరిగింది, కార్యక్రమంలో నాయకులు శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరో సంచలనానికి తెరలేపిన ఎమ్మెల్యే రాజాసింగ్.. విషయం ఏంటంటే..

### - బీజేపీలోనే నాకు వెన్నుపోటుదారులు- ఎమ్మెల్యే రాజాసింగ్



స్టేట్ బ్యూరో, ( జనం రిపోర్టర్ ) : బీజేపీలో చాలా మంది తనను ఎప్పుడు వెన్నుపోటు పొడుద్దామా..? అనే ఆలోచన పెట్టుకున్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. గత సర్కారు తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపిందని, ఆ సమయంలో కొంతమంది బీజేపీ నేతలు కూడా పోలీసులకు మద్దతుగా నిలిచారని ఆరోపించారు. 'నీపై పీడీయాక్ట్ పెడుతున్నాం. మీ బీజేపీ వాళ్లు కూడా ప్రోత్సహిస్తున్నారు' అని ఒక పోలీసు అధికారి తనతో చెప్పారని రాజాసింగ్ వెల్లడించారు.తనను జైలులో పెట్టినప్పుడు కార్యకర్తలు అండగా నిలిచారని చెప్పారు. మంగళవారం గోషామహల్ నియోజకవర్గంలోని ఆకాశపురి హనుమాన్ దేవాలయం వద్ద రాజాసింగ్ మాట్లాడారు. పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌కు సూచించారు. అధికారంలోకి వచ్చాక పదవీ విరమణ చేసిన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటామని కేటీఆర్ అనడం సరికాదని అన్నారు. పోలీసులు అధికారంలో ఉన్న వారి మాట వింటారని.. అయినా న్యాయపరంగానే పనిచేస్తారని అన్నారు.'రేవంత్‌రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు మీ ఆదేశంతో పోలీసులు ఆయన ఇంట్లోకి చొరబడ్డారు. బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ రేవంత్‌ను అరెస్టు చేసి జైలుకి పంపించారు. ఆ విషయాన్ని మరిచిపోయారా..?' అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ఆయన్ను గతంలో అరెస్టు చేసిన వారిపై ప్రతీకార చర్యలేమీ తీసుకోలేదన్నారు..

## నార్పల మండల రేషన్ కార్డుదారులకు విజ్ఞప్తి - ఈనెల 31 లోపు ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలి




నార్పల ( జనం రిపోర్టర్ ) : అనంతపురం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు నార్పల మండల వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులకు చెందిన లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపు ఈ కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయించుకోవాలని మండల తహసిల్దార్ కే అరుణకుమారి విజ్ఞప్తి చేశారు. మండల వ్యాప్తంగా 6354 మంది రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ పెండింగ్ లో ఉన్నవని తెలిపారు. వీరందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేపించుకోవాలని, లేనియెడల ఏప్రిల్ నెలలో వచ్చే నిత్యావసరాల సరుకుల సరఫరా నిలిపివేయబడతాయని ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ కేవైసీ చౌక దుకాణపు డీలర్ వద్ద ఈపాస్ అనే యంత్రం ద్వారా ఈ కేవైసీ ( వేలిముద్ర ) చేపించుకోవాలని తహసీల్దార్ అరుణ కుమారి సూచించారు.

## ఏ ఎస్ ఐ చితంబరయ్య మానవత దృక్పథం



సింగనమల మండల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ చితంబరయ్య మానవతా దృక్పథంతో వేసవి కాలంలో పక్షులకు ధాన్యం గింజలు నీరు సదుపాయం కల్పిస్తున్నారు ఈ సందర్భంగా సింగనమల ఏఎస్ఐ చితంబరయ్య మాట్లాడుతూ అంతరించిపోతున్న జాతులలో పక్షులు మొదటి స్థానంలో ఉన్నాయని వాటిని కాపాడుకోవడం ప్రకృతికి ఎంతో అందమని అన్నారు అలానే ఊరు పిచ్చుకలు పక్షులు 90 శాతం వరకు అంతరించిపోయాయని వాటిని కాపాడుకోవడం ఎంతో మంచిదని తెలిపారు అలాగే రైతులు సాగు చేస్తున్న పంట పొలాలలో క్రిమి కీటకాలు లేకుండా చేసి పంట దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు ఈ వేసవికాలంలో పక్షులకు నీరు ఆహారం లాంటివి దొరకవు కాబట్టి వాటికి మనమే దానం గింజలు లాంటిది చెట్లకు ఒక చిన్న గిన్నెలో నీరు ఒకవైపు ధాన్యం ఒకవైపు ఉంచితే మనం వాటికి దాహం ఆకలి తీర్చిన వాళ్ళం అవుతామని తెలిపారుఅలానే పక్షి జాతులు అభివృద్ధి చెందడానికి తోడ్పడిన వాళ్ళము అవుతామని అన్నారు.

## రాష్ట్ర ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మాదిగ సమాజం సంబరాలు:

సింగనమల ( జనం రిపోర్టర్ ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడం పట్ల మాదిగల హక్కుల పరిరక్షణ సమితి ఆనందం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పాలాభిషేకం చేసి,హర్షం వ్యక్తం చేశారు.ఈ వేడుకలో సింగనమల నియోజకవర్గ అధ్యక్షుడు చీమల నల్లప్ప, ఉపాధ్యక్షులు సాకే వెంకట రాముడు,ప్రధాన కార్యదర్శి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ వేణుగోపాల్, జాయింట్ సెక్రెటరీ సాకే రమణయ్య తదితరులు పాల్గొన్నారు.ఎస్సీ వర్గీకరణ నిర్ణయం మాదిగల కోసం నెరవేరిన ఒక ప్రధాన న్యాయపరమైన విజయం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. 1997-98లో చంద్రబాబు నాయుడు తొలిసారిగా ఈ వర్గీకరణ తీర్మానాన్ని ప్రవేశపెట్టారని,ఈ నిర్ణయం చాలా కాలంగా ఎదురు చూస్తున్న మాదిగలకు న్యాయం చేస్తుందని చెప్పారు.సామాజిక సమానత్వానికి కీలక నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ,ఈ వర్గీకరణ ద్వారా ఎస్సీ లోపలి వర్గాల మధ్య న్యాయం జరిగేలా చూస్తున్నామన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందించేందుకు ఇది ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు.ఈ సందర్భంగా మాదిగ సంఘ నాయకులు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు,అనేక మంది మద్దతుదారులు ఈ నిర్ణయాన్ని హర్షించారు.


## రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదులకు స్వీట్లు పంపిణీ

రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసగా ఉంటున్న ముస్లిం సోదరులందరికీ వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ ఈ ఊరి గణేష్ శుభాకాంక్షలు తెలియజేశారు బుధవారం పట్టణంలోని అన్ని మసీదులకు రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షురాలు నసీరున్నిసా బేగ్,డాక్టర్ అతిక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు చదలవాడ శ్రీనివాసరావు , జిల్లా అధికార ప్రతినిధి కర్రీ వెంకట కృష్ణారెడ్డి పట్టణ కన్వీనర్ కర్రేటి శేషగిరిరావు , పెట్టేం శ్రీనివాసరావు , చిమటా బాలాజీ , చిత్రాల ఓబెద్ , కర్రా రత్నాకర్, నీలా నాంచారయ్య రేపల్లె పట్టణ ముస్లిం నాయకులు అబ్దుల్ ఖుర్దుస్ గారు , లియాకత్ భాషా గారు, గౌస్ , భాషా , బాజీ గ, ఫణి , శేషు , శివ , పంతగాని రమేష్ శ్రీనివాస్ మరియు రేపల్లె పట్టణ వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పట్టణంలో ఉన్న అన్ని మసీదులకు స్వీట్లు పంచి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు...

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ) : :ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం కాకానీ నగర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందరంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు.



## ముద్దుగుమ్మని. .జానీవాకర్ జబర్దస్త్ ని" రేపల్లె లోనే చిత్రీకరిస్తున్నా! సినీదర్శకుడు దిలీప్ రాజా



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : పూర్తిగ లిక్కర్ బ్రాండ్ల పేర్లతో రూపొంది%శీ%చిన ఐటెంసాంగ్ " మేన్షన్ హౌస్ ముద్దిగుమ్మని..జానీవాకర్ జబర్దస్త్ ని" రేపల్లె లోనే చిత్రీకరిస్తున్నానని,ఇందుకోసం ముంబై నటిని ఎంపికచేసినట్లుగా సినీదర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.తాజాగా ఆయన చిత్రీకరిస్తున్న సినిమా షూటింగ్ లోకేషన్ల ఎంపిక కోసం బుధవారం ఆయన తన యూనిట్ తో పెనుమూడి కృష్ణనదీతీరంలో పర్యటించారు.ఈసందర్భంగా మీడియాకు షూటింగ్ విశేషాలను వెల్లడించారు. పెనుమూడి తనకుసెంటిమెంట్ గా నిర్ణయించుకున్న లోకేషన్ అన్నారు.గతంలో ప్రముఖ హాస్యనటుడు 'అలీ' హీరోగా పండుగాడి ఫోటో స్టూడియో చిత్రంలో కొన్ని సన్నివేశాలను పెనుమూడి లోనే చిత్రీకరించానన్నారు. తాను రేపల్లెలోనే జన్మించానని , రేపల్లె డిగ్రీ కళాశాలలో బిఏ చదివానని గుర్తుచేసుకుంటూ అదే కళాశాలలో మూడురోజులు షూటింగ్ జరుగుతుందని చెప్పారు.నిజాంపట్నం హార్బర్ లో ఫైటింగ్ సన్నివేశాన్ని ఏప్రిల్ మాసం చివరివారంలో చిత్రీకరిస్తానని తెలిపారు. హీరోయిన్‌కు సంబంధించిన మాంటేజెస్ షాట్స్ ను లంకభూమిలోని పచ్చదనంలో తీయడానికి నిర్ణయం తీసుకున్నట్లుగా దిలీప్ రాజా వివరించారు. ప్రస్తుతం వినోద్ యాజమాన్య సంగీతంలో పాటల రీకార్డింగ్ జరుగుతోందన్నారు. దర్శకుడు దిలీప్ రాజాతో మరో ఇద్దరు దర్శకులు నరేష్ దోనే, మణివరన్ ఉన్నారు.

## ఎర్రంశెట్టి బాలయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్.




ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల ( జనం రిపోర్టర్ ) : కంచికచర్ల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం శెట్టి బాలయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు శనిగరపు సాహు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఇందుకుగాను 44. 12 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకిరాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల తరుపునప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శనిగరపు సాహు అన్నారు ఈ సందర్భంగా సాహు మాట్లాడుతూ స్వరాష్ట్ర ఏర్పాటు నుంచి వ్యవసాయ రంగానికి నీరు, విద్య రంగాన్ని, అభివృద్ధిలో చేసిన దాఖలు లేవని అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య ,వైద్యము, ఉద్య%శా

## ఏ ఎస్ ఐ చితంబరయ్య మానవత దృక్పథం



సింగనమల మండల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ చితంబరయ్య మానవతా దృక్పథంతో వేసవి కాలంలో పక్షులకు ధాన్యం గింజలు నీరు సదుపాయం కల్పిస్తున్నారు ఈ సందర్భంగా సింగనమల ఏఎస్ఐ చితంబరయ్య మాట్లాడుతూ అంతరించిపోతున్న జాతులలో పక్షులు మొదటి స్థానంలో ఉన్నాయని వాటిని కాపాడుకోవడం ప్రకృతికి ఎంతో అందమని అన్నారు అలానే ఊరు పిచ్చుకలు పక్షులు 90 శాతం వరకు అంతరించిపోయాయని వాటిని కాపాడుకోవడం ఎంతో మంచిదని తెలిపారు అలాగే రైతులు సాగు చేస్తున్న పంట పొలాలలో క్రిమి కీటకాలు లేకుండా చేసి పంట దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు ఈ వేసవికాలంలో పక్షులకు నీరు ఆహారం లాంటివి దొరకవు కాబట్టి వాటికి మనమే దానం గింజలు లాంటిది చెట్లకు ఒక చిన్న గిన్నెలో నీరు ఒకవైపు ధాన్యం ఒకవైపు ఉంచితే మనం వాటికి దాహం ఆకలి తీర్చిన వాళ్ళం అవుతామని తెలిపారు అలానే పక్షి జాతులు అభివృద్ధి చెందడానికి తోడ్పడిన వాళ్ళము అవుతామని అన్నారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) :వికారాబాద్ కలెక్టరేట్ తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండ నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లా లో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ,ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు.గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఎ ఇ ఓ లు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి వరిదాన్యం తీసుకురావాలని, జిల్లా లో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దత్తు ధర ఎ గ్రేడ్ -2320/- లు, మరియు సన్న రకానికి అదనంగా క్వింటాళు కు రు. 500/- లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సాదారణ - 2300/- ప్రతి క్వింటలకు ఉంటుందని, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు , తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్ లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు.128 సెంటర్లలో ,జిల్లాలో ఒక లక్ష టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు.అలాగే గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారుఈ సమావేశంలో డి.యస్.ఓ మోహన్ బాబు, డి.యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి,మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్ టీ ఎ వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ, ఏజెన్సి తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గరికపాటి వెంకటగిరిధర్




రేపల్లె , ( జనం రిపోర్టర్ ) :రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘం కార్యనిర్వాహక సభ్యుల ఎంపిక స్థానిక పారసోసియేషన్ హాల్లో ఎన్నికల అధికారి గుజ్జ ర్లమూడి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా గరికపాటి వెంకటగిరిధర్, ఉపాధ్యక్షుడిగా వాక వెంకట శివరాం ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా పుప్పాల శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శిగా పెద్దపల్లి జాన్ హనూక్ లైబ్రరీ కార్యదర్శిగా జహంగీర్ బేగ్ ఫోర్ సంకల్చరల్ కార్యదర్శిగా చందోలు కోటేశ్వరరావు కోశాధికారిగా ఆళ్ల సూరిబాబు, మహిళా ప్రతినిధిగా సనక శివకుమారి, ఈసీ మెంబర్లుగా ఎర్రగళ్ల ధర్మతేజ గురిందపల్లి రామారావు గుమ్మడి కుమార్ బాబు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్ తెలియజేశారు నూతనంగా ఎన్నికైన అభ్యర్థులకు ఎన్నికల అధికారి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికైన అభ్యర్థులు ఈనెల 28వ తేదీ న బారో స్టేషన్ హాల్లో ఇఫ్తార్ ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలియజేశారు ఎన్నికైన అభ్యర్థులందరూ న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.

## మహిళా సంఘాలకు వడ్డి లేని ఋణాలు విడుదల..!! వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..!!



( జనం రిపోర్టర్ ) :తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం అమలు చేస్తూ మహిళా అభ్యునతికి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తుంది. మన వికారాబాద్ జిల్లా లో మొత్తం 10805 సంఘాలకు గాను ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు బ్యాంకు లింకేజి మరియు స్త్రీనిది ఋణాలకు రూ.20.35 కోట్ల రూపాయలు మంజూరి చేయడం జరిగింది.దీనికి మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తపరుస్తూ తెలంగాణా ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలపడం జరిగింది. అదేవిధంగా మా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయండి. కాపు కార్పోరేషన్ చైర్మన్ కొత్తపల్లి సూచన



మొగల్తూరు,మార్చి26. జనం రిపోర్టర్: ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ మొగల్తూరుపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను సద్వినియోగం చేసుకుని గ్రామంలో గల అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా తగు ప్రతిపాధనలు సిద్ధం చేయాలని రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మన్, జనసేన రాష్ట్ర నాయకుడు కొత్తపల్లి సుబ్బారాయుడు సూచించారు. బుధవారం ఆయన మె గల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మొగల్తూరు మూలాలు ఉన్న కుటుంబం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఎదిగిన పవన్ కళ్యాణ్ ఎంత ఎత్తుకు ఎదిగినా జిల్లాలో ఆయన కుటుంబానికి మూలాలు గల మొగల్తూరు, పెనుగొండ గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే దిశగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. శుక్రవారం ఉప మ ్ఖ్యమంత్రి పేషీ అధికారులు గ్రామంలో నిర్వహించే గ్రామ సభలో పంచాయతీ పరిధిలో గుర్తించిన డ్రెయినేజీ, తాగు నీరు, రహదారులు, పంట, మురుగు కాలువలు, విద్య, వైద్య సదుపాయాలుకు అవసరమైన అంచనాలు, ఆపనులకు డీపీఆర్లు సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, పంచాయతీ వార్డు సభ్యులు, నీటి సంఘ ఉపాధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు ఆండడబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాస్, పి ఆర్ డి ఈ డి సత్యనారాయణ,ఎంపీడీవో త్రిశూల పాణి, పిఆర్, హౌసింగ్, ట్రాన్స్కో ఏఈలు వెంకటేశ్వరరావు, ఫణీంద్ర, త్రిమూర్తులు గ్రామ స్థాయి జనసేన నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## పారదర్శకంగా, న్యాయమైన రీతిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,ఐ పి ఎస్..!!



వికారాబాద్ జిల్లా ( జనం రిపోర్టర్ ) :పోలీస్ శిక్షణ కేంద్రం (డీ టి సి), వికారాబాద్‌లో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్ ఆధ్వర్యంలో 148 వాహనాల బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది.ఈ వేలం



కార్యక్రమంలో వదిలివేయబడిన లేదా గుర్తు తెలియని వాహనాలను నిబంధనల ప్రకారం వేలం వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, న్యాయమైన రీతిలో నిర్వహించబడిందని, అందరూ స్వేచ్ఛగా పాల్గొని న్యాయమైన ధరలకు వాహనాలను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించబడిందని చెప్పారు.ఈ వాహనాలపై ఎవరికైనా యాజమాన్య హక్కులు ఉంటే, వారు గతంలో



దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించబడిందని, నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేసిన తర్వాతనే వేలం చేపట్టినట్లు ఎస్పీ వివరించారు.కార్యక్రమంలో వాహనాల వేలం కమిటీ చైర్మన్ జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు ,ఏఓ జోతిర్మని , ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు , వేలం క్రయదారులు పాల్గొన్నారు. వేలం విజయవంతంగా పూర్తిచేసి ఆదాయాన్ని సంబంధిత విభాగానికి అప్పగించడం జరిగింది.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) :వికారాబాద్ జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండ నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లా లో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ,ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఎ ఇ ఓ లు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి వరిదాన్యం తీసుకురావాలని, జిల్లా లో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దత్తు ధర ఎ గ్రేడ్ -2320/- లు, మరియు సన్న రకానికి అదనంగా క్వింటాళు కు రు. 500/- లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సాదారణ - 2300/- ప్రతి క్వింటలకు ఉంటుందని, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు , తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్ లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. 128 సెంటర్లలో ,జిల్లాలో ఒక లక్ష టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు.అలాగే గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా



బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారుఈ సమావేశంలో డి. యస్.ఓ మోహన్ బాబు , డి. యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు , వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి ,మార్కెటింగ్ అధికారి సారంగపాణి , ఆర్ టీ ఎ వెంకట్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ, ఏజెన్సి తదితరులు పాల్గొన్నారు.

## నార్పల లో ద్విచక్ర వాహనాల వేలంపాట



( జనం రిపోర్టర్ ) : నార్పల పోలీసు స్టేషన్ నందు అన్నామత్తుగా ఉన్న 26 ద్విచక్ర వాహనాలను 28.03.2025 వ తేదీ ఉదయం 11:00 గంటలకు వేలం వేయబడునని ఒక ప్రకటనలో ఎస్సై సాగర్ తెలిపారు. ఈ వేలం పాట కు వచ్చే ఔత్సాహికులు ఉదయం 11:00 గంటలకు నార్పల పోలీసు స్టేషన్ చేరుకొని 500/- రూపాయలు రుసుము చెల్లించి పాటలో పాల్గొనాల్సి వుంటుందని, ఈ వేలంపాట పోలీసు, రెవెన్యూ మరియు ఆర్ టి ఏ తాడిపత్రి వారి అద్వర్యములో జరుగుతుందని ఎస్సై సాగర్ తెలిపారు. అధికారులు నిర్ణయించిన ధర నుండి ప్రారంభమై ఔత్సాహికులు ఎక్కువ ఎవరు పాడి వాహనం దక్కించుకొనంటారో వారికి వాహనం దక్కుతుందని తెలిపారు.

## సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) :బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణంలోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం వద్ద వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ



ఎమ్మెల్యే,వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు వడ్డించారు అనంతరం ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి, మరియు బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నాయకులు,కార్యకర్తలు ముస్లిం సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నుంచి శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు.. ముస్తాబైన మల్లన్న క్షేత్రం..

ఉగాది మహోత్సవాలకు శ్రీశైల క్షేత్రం ముస్తాబైంది. ఈ నెల 27 నుంచి 31 వరకు ఐదురోజుల పాటు ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాల్లో జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామివార్లకు విశేషార్చనలు నిర్వహించనున్నారు. మహాశక్తి స్వరూపిణి అయిన భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు వాహనసేవలు జరుగనున్నాయి. శ్రీశైలం : ఉగాది మహోత్సవాలకు శ్రీశైల క్షేత్రం ముస్తాబైంది. ఈ నెల 27 నుంచి 31 వరకు ఐదురోజుల పాటు ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాల్లో జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామివార్లకు విశేషార్చనలు నిర్వహించనున్నారు. మహాశక్తి స్వరూపిణి అయిన భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు వాహనసేవలు జరుగనున్నాయి. ఉత్సవాల్లో తొలిరోజైన గురువారం భ్రమరాంబ అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో భక్తులను అనుగ్రహిస్తారు. సాయంత్రం భృంగి వాహనంపై ఆదిదంపతులు విహరించనున్నారు.28న అమ్మవారు మహాదుర్గ అలంకారణలో దర్శనం ఇవ్వనుండగా.. కైలాస వాహన సేవ జరుగనున్నది. 29న అమ్మవారు చదువుల తల్లీ సరస్వతీదేవిగా కనిపించనున్నది. అదే రోజున ప్రభోత్సవం, నందివాహన సేవతో పాటు వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశాలు జరుగనున్నాయి. ఉగాది పర్వదినమైన 30వ తేదీ రోజున భ్రమరాంబాదేవి రాజరాజేశ్వరిగా అనుగ్రహించనున్నది. ఆలయంలో ఉదయం విశ్వాసునామ సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం ఉంటుంది. అదే రోజున సాయంత్రం సమయంలో రథోత్సవం జరుగుతుంది. 30న అమ్మవారు భ్రమరాంబాదేవి నిజ ప్రదర్శనం ఉండనుండగా.. పూర్ణాహుతి, అశ్వవాహన సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.ఉత్సవాల్లో తొలిరోజైన గురువారం యాగశాల ప్రవేశంతో ఉగాది ఉత్సవాలు మొదలవుతాయి. ఉదయం 9 గంటల నుంచి శివ సంకల్పం, గణపతిపూ, కంకణధారణ, చండీశ్వరపూజ, రుత్విగ్వరణం, దీక్షాకంకణధారణ, స్వస్తి పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, మండపారాధన, పంచారణార్చన, కలశార్చన, జపానుష్టాలు తదితర కార్యక్రమాలు జరుగుతాయి. ఇక సాయంత్రం సాయంకాలార్చనలు, చండీశ్వరపూజ, మండపారాధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ట, నిత్యహవనాలు జరుగుతాయి. భ్రమరాంబ అమ్మవారికి విశేష కుంకుమార్చనలు, నవావరణార్చన, చండీహోమం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం జరుగుతుంది. ఆ తర్వాత ఏకాంత సేవ ఉంటుంది. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. రకరకాల పూజలతో తీర్చిద్దిద్దారు.

# మహిళలకు షాక్..
# మరోసారి పెరిగిన బంగారం ధరలు



: బంగారం ధరలు మరోసారి పెరిగాయి. శుక్రవారం స్వల్పంగా పెరుగుదల నమోదు చేశాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటన్న నిర్ణయాల వల్ల బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి.దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో ఇన్వెస్టర్లు ఒక్కసారి బంగారం వైపు మొగ్గు చూపుతుండటంతో బంగారం ధర రోజు రోజుకు పెరుగుతుంది.ప్రపంచ ధరల్లో మార్పులు, కేంద్ర బ్యాంకు బంగారం నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితం అవుతున్నాయి. గత కొన్ని ఏళ్లుగా హైరదాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండవసారి పగ్గాలు చేపట్టిన తర్వాత బంగారం ధర పెరిగింది. ఆయన తీసుకుంటున్న వరుస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా బంగారం ను సురక్షిత పెట్టుబడిగా భావిస్తున్నారు. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచేశారు. దీంతో ఇన్వెస్టర్లంతా ఒక్కసారిగా బంగారం వైపు మొగ్గు చూపుతుండటంతో బంగారం ధర రోజు రోజుకు పెరుగుతోంది.ఇక హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగింది 10 గ్రాముల ధర రూ. 83,110గా ఉంది. 24క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90., 670గా నమోదు అయ్యింది.




దేశవ్యాప్తంగా బంగారం ధరలు:
కోల్‌కతా- రూ.83,110, రూ.90,670
చెన్నై- రూ.83,110, రూ.90,670
బెంగళూరు- రూ.83,110, రూ.90,670
పుణె- రూ.రూ.83,110, రూ.90,720




## 'ట్విటర్ పిట్ట' వేలం.. భారీ ధర పలికిన లోగో

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విటర్(ప్రస్తుతం 'ఎక్స్').. ఈ పేరు వినగానే మొదటి గుర్తుకొచ్చేంది దాని ఫేమస్ బర్డ్ లోగో. అదేనండి 'ట్విటర్ పిట్ట'.ట్విటర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన తర్వాత దాని పేరును 'ఎక్స్'గా మార్చి శాన్ ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయం నుంచి పాత బర్డ్ లోగోను తొలగించారు. ఇప్పుడా బర్డ్ లోగోను వేలానికి ఉంచగా భారీ ధర పలికింది.ట్విటర్ బర్డ్ లోగోను ఆర్ఆర్ ఆక్షన్ అనే సంస్థ ద్వారా వేలంలో అమ్మకానికి పెట్టారు. ఈ వేలంలో 34,375 డాలర్లకు (భారతీయ కరెన్సీలో సుమారు రూ.30 లక్షలు) అజ్ఞాత వ్యక్తి దీన్ని కొనుగోలు చేశారు. 12 అడుగులు 9 అడుగులు (3.7 మీటర్లు 2.7 మీటర్లు) కొలతలు, 560 పౌండ్ల (254 కిలోలు) బరువు ఉన్న ఈ బర్డ్ లోగో 34,375 డాలర్లకు అమ్ముడుపోయిందని ఆర్ఆర్ ఆక్షన్ తెలిపింది. అయితే కొన్నదెవరనేది మాత్రం వెల్లడించలేదు.ట్విటర్‌ను 2022లో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. దీని కోసం ఆయన 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. అయితే, కొనుగోలు తర్వాత ప్రకటనలను నిలుపుకోవడంలో ట్విటర్ ఇబ్బందులను ఎదుర్కొంది. దీంతో ఇందులో ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్లతో సహా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను గణనీయంగా వెనక్కితీసుకున్నారు. ట్విటర్‌ను 'ఎవ్రీథింగ్ యాప్'గా మార్చాలన్న లక్ష్యంతో దీన్ని ఆయన 'ఎక్స్'గా మార్చేశారు. ట్విటర్‌ను 'ఎక్స్'గా మార్చేసిన తర్వాత పాత లోగోలు, జ్ఞాపికలు, ఆఫీస్ ఫర్నిచర్, కిచెన్వేర్ వంటి పలు వస్తువులను మస్క్ ఇప్పటికే వేలంలో విక్రయించేశారు. ఇలా వేలంలో భారీ ధరలు పలికిన ఇతర టెక్ వస్తువులలో యాపిల్ కంప్యూటర్ సంస్థకు చెందిన పలు వస్తువులు ఉన్నాయి. వీటిలో యాక్సెసరీస్ తో కూడిన యాపిల్ -1 కంప్యూటర్ 3,75,000 డాలర్లు, 1976 లో స్టీవ్ జాబ్స్ సంతకం చేసిన చెక్కు 1,12,054 డాలర్లు, మొదటి తరం 4 జీబీ ఐఫోన్ 87,514 డాలర్లు ధర పలికాయి.



## బంపర్ ఆఫర్ రూ. 11 కే విమానం టికెట్..
# హైదరాబాద్ నుంచే జర్నీ




: విమాన ప్రయాణం చేయాలని భావించే వారికి అదిరిపోయే న్యూస్. బెస్ట్ డీల్ అందుబాటులో ఉంది. తక్కువ ధరకే విమాన టికెట్లను పొందవచ్చు.ఎలా అనుకుంటున్నారా. అయితే ఈ విషయం తెలుసుకోవాల్సిందే. వియయాత్నంకు టూర్ ప్లాన్ చేసుకుంటున్న హైదరాబాదీలకు ఇది నిజంగా శుభవార్తే అని చెప్పవచ్చు. వియాత్నంకు ప్రముఖ విమానయాన సంస్థ వియట్ జెట్ హైదరాబాద్ నుంచి హెూచిమిన్ నగరానికి ప్రత్యక్ష విమానాన్ని ప్రారంభించనుంది. మార్చి 18 నుంచి ఈ సర్వీసులను ప్రారంభం కానున్నాయి. కొన్ని కండిషన్స్ తో కూడిన ఎకానమీ క్లాస్ వన్ వే టికెట్ ధర రూ 11 నుంచి ప్రారంభం అవుతుంది. దీనికి ట్యాక్స్ అదనంగా ఉంటాయి. విమానాలు వారానికి రెండుసార్లు మంగళవారం, శనివారం ఉంటాయి. సాధారణంగా రూ. 11 నుంచి విమా ఛార్జీకి అదనంగా ప్రయాణికుడు సౌకర్య రుసుము, ఏవియేషన్ సెక్యూరిటీ రుసుము, ప్యాసింజర్ సర్వీస్ ఫీజు, యూజర్ డెవలప్ మెంట్ ఫీజు, జీఎస్టీ మొదలైనవి చెల్లించాలి.ఈ ఛార్జీలు అన్నీ కూడా ప్రయాణికులు ప్రయాణించే ఎయిర్ పోర్టు నుంచి తుది టికెట్ ధరకు జోడిస్తారు. ప్రస్తుత సందర్భంలో ప్రయాణికుడు తిరుగు ప్రయాణ ఛార్జీని సాధారణ ధరకు కొనుగోలు చేయాలి. అందువల్ల ప్యాసింజర్లు ఈ విషయాన్ని ముందే గ్రహించాలి. వియట్ జెట్ ఎయిర్ లైన్ మార్చి 24 వరకు హైదరాబాద్ నుంచి హెూచిమిన్ బెంగళూరు హెూచిమిన్ మార్గాల కోసం రెండు ప్రత్యేక ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. మొదటి ఆఫర్ కింద రూ. 11 ప్రారంభ ధరతో టికెట్ తీసుకోవచ్చు. దీనికి ట్యాక్స్ లు ఇతర ఫీజులు అదనంగా ఉంటాయి. ఆఫర్ లో భాగంగా టికెట్లు బుక్ చేసుకుంటే జూన్ 1 నుంచి అక్టోబర్ 15 మధ్య జర్నీ చేయవచ్చు. ప్రభుత్వ సెలవులు, ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో ఆఫర్ వర్తించదు.రెండవ ఆఫర్ విషయానికి వస్తే ఇది భారత్ వియాత్నం మార్గాల్లో ప్రయాణికులు 20శాతం వరకు డిస్కౌంట్ పొందవచ్చు. ఆఫర్ లో భాగంగా టికెట్లు బుక్ చేసుకున్నవారు ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రయాణించవచ్చు. విమాన టికెట్లను బుక్ చేసుకునేందుకు కస్టమర్ హెూలీ ఇండియా ప్రోమో కోడ్ ను ఉపయోగించాలి. టిక్కెట్లు, ఇతర వివరాలు అధికారిక వెబ్ సైట్లో, వియట్ జెట్ ఎయిర్ మొబైల్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి.






## టెస్లా కీలక నిర్ణయం: వేలాది కార్లపై ఎఫెక్ట్

అమెరికన్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా .. తన 'సైబర్ ట్రక్' కార్లకు రీకాల్ ప్రకటించింది. ఇప్పటి వరకు డెలివరీ చేసిన అన్ని సైబర్ ట్రక్కులలోనూ సమస్య ఉందని గుర్తించడంతో ఈ రీకాల్ ప్రకటించింది. ఈ ప్రభావానికి 46,000 కంటే ఎక్కువ కార్లు ప్రభావితమయ్యాయి. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు.. బాహ్య ప్యానెల్ విడిపోతుందనే ఆందోళనల కారణంగా ఈ రీకాల్ ప్రకటించడం జరిగింద 'నేషనల్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్' వెల్లడించింది. మే 19 నుంచి వాహన యజమానులకు మెయిల్ ద్వారా రీకాల్ విషయాన్ని కంపెనీ తెలియజేయనుంది. టెస్లా సైబర్ ట్రక్ వెలుపలి భాగంలో ఉన్న స్టెయిన్‌లెస్ స్టీల్ ట్రిమ్ ప్యానెల్ విడిపోయే అవకాశం ఉంది. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఈ సమస్యను పరిష్కరించడానికి కంపెనీ సన్నద్ధమైంది. దీనికోసం వాహనదారులు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. సంస్థ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా భర్తీ చేస్తామని ఆటోమేకర్ కస్టమర్లకు హామీ ఇచ్చింది. టెస్లా.. తన సైబర్ ట్రక్ కోసం రీకాల్ ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. యాక్సిలరేటర్ పెడల్ ఇరుక్కుపోవడం, డ్రైవ్ పవర్ కోల్పోవడం, లోపభూయిష్ట విండ్‌షీల్డ్ వైపర్‌లు, ఎలక్ట్రిక్ ఇన్వర్టర్ సమస్య వంటి కారణాలతో 15 నెలల్లో పలుమార్లు రీకాల్ ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరోమారు ఈ రీకాల్ ప్రకటించడం గమనార్హం.




## మండే వేసవిలో బెస్ట్ కూలింగ్ ఇచ్చే ఏసీలు ఇవే.. తక్కువ ధర.. ఎక్కువ నాణ్యత..




బ్లూ స్టార్ 1 టన్ 3 స్టార్, వైఫై స్మార్ట్ ఇన్వర్టర్ స్ప్లింట్ ఏసీ.. మండే వేసవి మంచి కంఫర్ట్ కావాలంటే ఈ ఏసీని కొనుగోలు చేయాల్సిందే. ఫాస్ట్ కూలింగ్ సామర్థ్యంతో ఇది వస్తుంది. రిమోట్ తో దీనిని ఆపరేట్ చేయొచ్చు. ఏఐ ప్రో టెక్నాలజీతో అవసరమైన కూలింగ్ ను అందిస్తుంది. దీని ధర అమెజాన్ ప్లాట్ ఫారంలో రూ. 32,990గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్, ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. అతి తక్కువ విద్యుత్ వినియోగంతో నాణ్యమైన కూలింగ్ ను ఇది అందిస్తుంది. దీనిలో కూడా 5 ఇన్ 1 కన్వర్టిబుల్ కూలింగ్ ఉంటుంది. దీనిలో డీజీక్యూ పెంటా సెన్సార్ ఉంటాయి. అధిక ఉష్ణోగ్రతల సమయంలో కూడా సమర్థనీయమైన కూలింగ్ ను అందిస్తుంది. 4వే స్వింగ్ సాయంతో గదంతా కూలింగ్ విస్తరించడానికి సాయపడుతుంది. దీని ధర అమెజాన్ లో రూ. 38,890గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్, వైఫై స్మార్ట్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. ఇది 4వే స్వింగ్ ఆప్షన్ తో మంచి కూలింగ్ ను అందిస్తుంది. చిన్న సైజున్న రూమ్ లకు ఇది చక్కగా సరిపోతుంది. వైఫై ఎనేబుల్ అయి ఉంటుంది. రిమోట్ కంట్రోల్ ద్వారా దీనిని ఆపరేట్ చేయొచ్చు. 5 ఇన్1 కన్వర్టబుల్ కూలింగ్ ను అందిస్తుంది. స్లీప్ షెడ్యూల్ ఆప్షన్ కూడా ఉంటుంది. ఎకో మోడ్ సాయంతో తక్కువ విద్యుత్ ను తీసుకుంటుంది. దీని ధర అమెజాన్ సైట్లో రూ. 37,490గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్ వైఫై ఇన్వర్టర్ స్మార్ట్ స్ప్లిట్ ఏసీ.. ఇది చిన్న గదులకు అద్భుతమైన కూలింగ్ సొల్యూషన్. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని సమర్థంగా పనిచేస్తుంది. దీనిలో టర్బో కూల్ మోడ్, డ్రై మోడ్, ఎకో మోడ్ వంటి ఆప్షన్లు ఉంటాయి. దీనిలో యాంటీ మైక్రోబియల్ ఫిల్టర్స్ ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన చల్లని గాలిని అందిస్తుంది. ఇది కూడా ఏఐ ప్రో టెక్నాలజీ సాయంతో అవసరమైన కూలింగ్ ను సమర్థంగా అందిస్తుంది. దీని ధర అమెజాన్ లో రూ. 39,490గా ఉంటుంది. బ్లూ స్టార్ 1టన్ 3 స్టార్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. ఇది యాంటీ కర్రోసివ్ బ్లూ ఫిన్ టెక్నాలజీతో వస్తుంది. ఇది 5 ఇన్ 1 కన్వర్టబుల్ ఏసీ. బిల్డ్ క్వాలిటీ చాలా నాణ్యంగా ఉంటుంది. ఇది అధిక వేడిమి గల వాతావరణం కూడా మంచి కూలింగ్ ను అందిస్తుంది. 52 డిగ్రీలప్పుడు కూడా మంచి కూలింగ్ ను అందిస్తుంది. బ్లూ స్టార్ స్మార్ట్ యాప్ ద్వారా చాలా సులువుగా దీనిని వినియోగించవచ్చు. ఏఐ ప్రో టెక్నాలజీతో అవసరమైన కూలింగ్ ను అందిస్తుంది. అమెజాన్ అలెక్సా, గూగుల్ హెూమ్ వంటివి ఇంటిగ్రేట్ అయి ఉంటాయి. దీని ధర అమెజాన్ ప్లాట్ ఫారంలో రూ. 31,990గా ఉంది.









## ఈ ల్యాప్‌టాప్‌కు ఛార్జింగ్‌తో పన్లేదు..
## ఎక్కడైనా, ఎంతసేపైనా పవర్ లేకుండా వాడొచ్చు

ల్యాప్‌టాప్ లేకుండా ఒక గంట కూడా గడవని రోజులవి. ఐటీ ఉద్యోగుల నుంచి బిజినెస్‌మెన్, స్టూడెంట్స్ ఇలా ప్రతి ఒక్కరికి నిత్యవసరంగా మారింది ల్యాప్‌టాప్. ఇక సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అయితే తిండి లేకుండా ఉండగలరేమో గానీ ల్యాప్‌టాప్ లేకుండా ఉండలేరు. ఈ మధ్య వర్క్ ఫ్రమ్ హెూమ్ కల్చర్ పెరగడం వల్ల ఇంట్లో 24 గంటలు ల్యాప్‌టాప్‌లతోనే కాపురం చేస్తున్నారు. అన్ని పనులకు అత్యంత సౌకర్య వంతంగా ఉండే ల్యాప్‌టాప్ వాడే విషయంలో చార్జింగ్ పెట్టుకోవడం ఒకటే పెద్ద సమస్య. ఇక ట్రావెలింగ్‌లో ఉన్నవాళ్లకి, ఔట్ స్టేషన్ వెళ్లేవాళ్లకి పదేపదే ల్యాప్‌టాప్ ఛాచార్జింగ్ సమస్య వేధిస్తుంది. ఇక దీనికి ఫుల్ స్టాప్ పెట్టింది లెనోవో కంపెనీ. అసలు చార్జింగ్ పెట్టాల్సిన అవసరమే లేని అద్భుత ఆవిష్కరణ తీసుకువచ్చింది. ఇప్పటివరకు సోలార్ పవర్‌తో నడిచే చాలా వస్తువులను చూశాం. ఇకపై ఈ లెనోవో ల్యాప్‌టాప్ కూడా సోలార్ పవర్‌తో రన్ అవుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా సోలార్ ప్యానల్స్ ఫిక్స్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ల్యాప్‌టాప్ స్క్రీన్ పైన ఉండే ప్యానల్ మొత్తాన్ని సోలార్ ప్యానల్‌గా మార్చేసింది. అయితే అందరికీ వచ్చే అనుమానం ఈ ల్యాప్‌టాప్‌ను పట్టుకుని ఎండలో కూర్చోవాలా అని.? అలాంటి అవసరమే లేదు. మీ ఇంట్లోనూ, ఆఫీసులోనూ ఉండే లైటింగ్‌తోనే ఈ ల్యాప్‌టాప్ ఛార్జ్ అయిపోతుంది. తొమ్మిది గంటలు పూర్తిగా ఇన్సైడ్ లైటింగ్‌లో ఉంటే చాలు ఫుల్ ఛార్జ్ అవుతుంది. ఇక తేలికపాటి ఎండలో అయితే రెండు గంటలు ఉంటే చాలు ఫుల్ ఛార్జ్ పూర్తి అవుతుంది. పూర్తి ఎండలో పెట్టాల్సిన అవసరం లేదు. అంతేకాదు ఇది ఎప్పుడూ ఆగిపోదు. మనం పని చేస్తున్నంతసేపు ఎదురుగా లైట్ ఉంటే చాలు అక్కడి నుంచి ఛార్జ్ అవుతూ నడుస్తూనే ఉంటుంది. ఫ్రీక్వెంట్‌గా ట్రావెల్ చేసే వాళ్లకి.. క్లయింట్స్ దగ్గరికి వెళ్లి ప్రజెంటేషన్ ఇచ్చే ఎగ్జిక్యూటివ్స్‌కి, తరచుగా కూర్చున్న చోట కాకుండా అటూ.. ఇటూ తిరుగుతూ పనిచేసే వాళ్లకి ఇది మోస్ట్ యూజ్‌ఫుల్. ప్రస్తుతానికి అయితే అమెరికా, చైనా, యూరప్ మార్కెట్‌లలో లెనోవో దీన్ని ప్రవేశపెట్టింది. మరికొద్ది రోజుల్లో ఇండియా మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైతే దీని ధర రూ. 1,75,000.






జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# సినిమా చిత్రం

## రామ్ 'సాగర్' కథ ఎంతవరకు వచ్చింది?






మొన్నటివరకు మాస్ సినిమాలతో కొనసాగిన హై ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని నెక్స్ట్ రొమాంటిక్ లవ్ డ్రామా సినిమాతో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. లవర్ బాయ్ గా వచ్చిన ప్రతీసారి కూడా రామ్ మంచి హిట్ అందుకున్నాడు. ఇక ఈసారి %ూ% మహేష్ బాబు దర్శకత్వంలో చేస్తున్న సినిమా కూడా అలాంటిదే. ఇప్పటికే విడుదలైన లుక్ కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేస్తోంది. ఇందులో రామ్ సాగర్ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక నాన్ స్టాప్ గా సినిమాకి సంబంధించిన షూటింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ సినిమా మొదటి షెడ్యూల్ కంప్లీట్ చేసి, రెండో షెడ్యూల్ కోసం రాజమండ్రికి వెళ్లిన యూనిట్ అక్కడ భారీగా షూటింగ్ నిర్వహించింది.



ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. మాస్ హీరో రామ్ పోతినేని మళ్లీ తన ఎనర్జీతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. రాజమండ్రిలో మొత్తం 34 రోజులు పాటు షెడ్యూల్ జరిగింది. అక్కడ ప్రకృతి అందాల మధ్య కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. నాన్ స్టాప్‌గా జరిగిన ఈ షెడ్యూల్‌లో రెండు పాటలు, భారీ యాక్షన్ సీక్వెన్స్, ప్రధాన డైలాగ్ సీన్స్ చిత్రీకరించారు. యూనిట్ డెడికేషన్‌తో రాత్రి పగలు షూటింగ్ నిర్వహించడం విశేషం. ఈ. లవ్ సినిమాలో కాస్త యాక్షన్ టచ్ కూడా ఉండబోతున్నట్లు అర్థమవుతుంది. హీరోయిన్‌గా భగ్యశ్రీ బోర్సే ఈ చిత్రంలో నటిస్తుండగా, ఆమె పాత్రకు మంచి ప్రాధాన్యత ఉంటుందని సమాచారం. ఈ షెడ్యూల్‌లో రావు రమేష్, మురళీ శర్మ లాంటి సీనియర్ నటులతో పాటు సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ లాంటి పాపులర్ యాక్టర్స్ పాల్గొన్నారు. వీరి పాత్రలు కూడా ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ ప్రొడక్షన్‌లో ఈ చిత్రం తెరకెక్కుతుండటంతో, సినిమాపై మరింత హైప్ పెరిగింది. మార్చి 28 నుంచి మరో కొత్త షెడ్యూల్ స్టార్ట్ కానుంది. ఈసారి లొకేషన్ హైదరాబాద్. ఇక్కడ మరింత రిచ్ విజువల్స్‌తో సినిమాను తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా క్లైమాక్స్ యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషనల్ సీన్స్ కోసం ఈ షెడ్యూల్‌లో ప్లాన్ చేశారు.



దర్శకుడు మహేష్ బాబు పీ ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతిని అందించేలా మలచుతున్నారని టాక్. ఇక సినిమాకు వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు.

## క్యూట్ కీర్తి భలే ఉన్నావే!



కేరళలో పుట్టినప్పటికీ తమిళనాడులో ఎక్కువ సినిమాలు చేయడంతో కీర్తి సురేష్‌కి తమిళ్ ముద్దుగుమ్మ అనే పేరు పడింది. ఇండస్ట్రీలో తన వారు ఉండటంతో ఆఫర్లు ఈజీగానే వచ్చినా సక్సెస్‌లు మాత్రం అంత ఈజీగా రాలేదు. కెరీర్ ఆరంభం నుంచి నటిగా తనను తాను నిరూపించుకుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం కావడంతో పాటు నటిగా ప్రతిభ కనబర్చడంతో ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. సాధారణంగా కమర్షియల్ హీరోయిన్స్ అంటే స్కిన్ షో చేసి, రొమాంటిక్ సీన్స్ చేయాల్సి ఉంటుంది. కానీ కీర్తి సురేష్ మాత్రం స్కిన్ షో కి కెరీర్ ఆరంభం నుంచి దూరంగా ఉంటూ వచ్చింది. ఇప్పటికీ చాలా పద్ధతిగా స్కిన్ షో చేయకుండానే సినిమాలు చేస్తూ వస్తుంది. స్కిన్ షో చేయకుండా హీరోయిన్‌గా ఇన్నాళ్లు కొనసాగడం అనేది చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. కానీ కీర్తి సురేష్ మాత్రం మహానటి తో పాటు పలు సినిమాల్లో తన నటనతో మెప్పించి స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్ ఇతర భాషల్లోనూ సినిమాలు చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ఈమధ్య కాలంలో హిందీ సినిమాల్లోనూ నటించడం ద్వారా బాలీవుడ్‌లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేష్ మరిన్ని సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తుంది. మొదటి సినిమా నిరాశ పరచినా వెంటనే ఒక హిందీ వెబ్ సిరీస్‌లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో ఫోటోలు షేర్ చేసి సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటారు. కానీ కీర్తి సురేష్ మాత్రం స్కిన్ షో చేయకుండానే ఫోటోలను షేర్ చేస్తూ వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా కీర్తి సురేష్ మరోసారి క్యూట్ ఫోటోలు షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. సింపుల్ డ్రెస్‌లో లూజ్ హెయిర్‌తో క్యూట్ స్మైల్‌తో పిచ్చెక్కించే విధంగా కీర్తి సురేష్ లుక్ ఉంది. ఈ స్థాయిలో అందంగా ఉన్న కీర్తి సురేష్ ఇంత త్వరగా పెళ్లి చేసుకోవడం బాధగా ఉంది అంటూ కొందరు సరదాగా సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు అన్ని భాషల్లోనూ బిజీ బిజీగా సినిమాలు చేసే విధంగా ఆఫర్లు దక్కించుకునేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

తెలుగులో కీర్తి సురేష్ చివరగా కల్కి 2898 ఏడీ సినిమాలో

తెలుగులో కీర్తి సురేష్ చివరగా కల్కి 2898 ఏడీ సినిమాలోవినిపించింది. అందులోని ఒక రోబోకి కీర్తి సురేష్ వాయిస్ ఓవర్ ఇచ్చింది. అంతకు ముందు తెలుగులో భోళా శంకర్ సినిమాలో నటించింది. ఆ సినిమాలో హీరోయిన్‌గా కాకుండా కీలక పాత్రలో నటించింది. టాలీవుడ్‌లో నానికి జోడీగా దసరా సినిమాలో హీరోయిన్‌గా నటించడం జరిగింది. తెలుగులో మరిన్ని సినిమాలను ఈమె చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ప్రస్తుతం ఈమె దృష్టి మొత్తం హిందీ సినిమాలపై ఉన్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత కూడా వరుసగా సినిమాలు, సిరీస్‌ల్లో నటిస్తూ బిజీగా ఉంది. రెండు తమిళ్ సినిమాలను సైతం ఈమె నటిస్తోంది. అతి త్వరలోనే ఈమె నటిస్తున్న అక్క వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది.

## నభా నటేశ్.. పొట్టి నిక్కరులో కిర్రాక్ లుక్స్



టాలీవుడ్ లో తనదైన స్టైల్ తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నభా నటేశ్, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి సోషల్ మీడియాలో సంచలనం రేపింది. తెలుగులో తనకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పరచుకున్న నభా, గ్లామర్ పరంగా ఎప్పటికప్పుడు కొత్త ట్రెండ్స్‌ను సెట్ చేస్తూ ముందుకు సాగుతోంది. 'ఇస్మార్ట్ శంకర్' మూవీతో స్టార్ స్టేటస్ అందుకున్న ఈ అందాల భామ, ఇటీవల కొన్ని గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఫిదా చేసేస్తోంది. తాజా ఫోటోషూట్ లో నభా నటేశ్ వైట్ క్రాప్ టాప్, లూస్ షార్ట్స్ లో స్టన్నింగ్ లుక్‌తో దర్శన మిచ్చిం ది. కిచెన్ వాతా వరణంలో తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ఫోటోషూట్ చేయించు కుంది. చేతిలో కోల్డ్ డ్రింక్, టేబుల్ మీద పిజ్జా ఉండటంతో ఫొటోలకు ప్రత్యేకమైన అర్థం వచ్చి పడింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, నభా స్టైల్ సెన్స్ గురించి ఫ్యాన్స్ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ఆమె ఈ క్యాజువల్ లుక్ లోనూ ఎంతో స్టన్నింగ్ గా కనిపించడం గమనార్హం. ఈ ఫోటోషూట్ లో ఆమె గ్లామర్ హైలైట్ అవ్వడమే కాకుండా, తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో మరింత మేజిక్ క్రియేట్ చేసింది. కొందరు నెటిజన్లు "నభా ఈజ్ బ్యాక్" అంటూ కామెంట్స్ పెడుతుండగా, మరి కొందరు ఆమె మరిన్ని టాలీవుడ్ ప్రాజెక్ట్స్ చేయాలని కోరుతున్నారు. గతంలో నభా 'ఇస్మార్ట్ శంకర్' తో సంచలనం రేపినా, అనంతరం అనుకున్నంత పెద్ద హిట్లు అందుకోలేకపోయింది. అయితే తన గ్లామర్ గేమ్ లో ఎప్పటికప్పుడు కొత్త లెవల్స్ కు వెళ్లి ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. నభా నటేశ్ ప్రస్తుతం స్వయంభూ మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అలాగే ఒక స్టార్ సరసన నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు చిత్రాలు నభా కెరీర్ కి మళ్లీ మంచి ఊపును తీసుకురావొచ్చని అభిమానులు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో తన లుక్స్ తో నిత్యం ట్రెండింగ్ లో ఉండే నభా, మరిన్ని ఆసక్తికరమైన ప్రాజెక్ట్స్ లో నటిస్తుందా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. మొత్తానికి, నభా నటేశ్ తాజా ఫోటోషూట్ గ్లామర్, స్టైల్ మరియు ఎక్స్‌ప్రెషన్స్ పరంగా మైండ్ బ్లోయింగ్ గా ఉందనే చెప్పాలి.





## తండేల్ డైరెక్టర్.. మరి నెక్స్ట్ ఏంటీ?

టాలీవుడ్ లో నేటితరం యువ దర్శకులలో మంచి గుర్తింపు అందుకున్న వారిలో చందూ మొండేటి టాప్ లిస్టులో ఉంటాడు అని చెప్పవచ్చు. మొదటి సినిమా కార్తికేయ తోనే అతనికి మంచి క్రేజ్ దక్కింది. ఇక ఎలాంటి సినిమా చేసినా కూడా అందులో ఏదో కొత్త కొత్త ఎలిమెంట్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నాడు. నాగచైతన్యతో ప్రేమమ్, ఇటీవల వచ్చిన తండేల్ రెండు కూడా బాక్సాఫీస్ వద్ద సాలీడ్ వసూళ్ళను అందుకున్నాయి. ఇక కార్తికేయ 2 పాన్ ఇండియ రేంజ్ లో హిట్ అయిన విషయం తెలిసిందే. ఆ సినిమా నుంచే అతనిపై బాలీవుడ్ మేకర్స్ ఫోకస్ కూడా పడింది. కానీ అతను ఎన్ని ఆఫర్స్ వచ్చినా కూడా కార్తికేయ 2 తరువాత తండేల్ సినిమానే చేశాడు. ఆ సినిమా నాగ చైతన్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ గ్రాస్ వసూళ్లు సాధించింది. నిజ జీవిత ఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్‌ను దుమ్ముదులిపేసింది. థియేటర్లలోనే కాదు, నెట్‌ఫ్లిక్స్‌లో కూడా ట్రెండ్ అవుతూ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇక సూర్య హీరోగా గీత ఆర్ట్స్ ప్రొడక్షన్ లో ఒక సినిమా కూడా లైన్ లో ఉంది. అలాగే ఇప్పుడు, బాలీవుడ్ వైపు నుంచి కూడా ఛాన్సులు వస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది టాప్ హీరోలు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అలాగే కార్తిక్ ఆర్యన్‌తో ఒక సినిమా చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. కార్తికేయ 2 సమయంలోనే ఆయన కార్తిక్‌కు ఒక కథ చెప్పారని, ఇప్పుడు అది ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని టాక్. ఇదే కాదు, హృతిక్ రోషన్‌తో కూడా చర్చలు జరుగుతున్నాయని అంటున్నారు. హృతిక్ సాధారణంగా కథను ఓకే చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటాడు, కానీ చందూ చెప్పిన కథపై ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ హృతిక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయితే, అది చందూ ముండేటికి బాలీవుడ్‌లో భారీ అవకాశాన్ని తెచ్చిపెట్టే చాన్స్ ఉంది. తెలుగులో కూడా చందూ ముండేటి కొత్త ప్రాజెక్టులపై చర్చలు జరుపుతున్నాడు. రామ్ పోతినేనితో ఒక సినిమా చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం దర్శకుడు మహేష్ సినిమాతో బిజీగా ఉన్న రామ్ ఇటీవల సెట్స్ లోనే కలిసి చందూ స్టోరీని విన్నారట. గతంలో కూడా వీరిద్దరి మధ్య రెండు మూడు కథలు చర్చకు వచ్చాయి. ఇక ఈసారి రామ్ తొందరగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న చందూ ముండేటి బాలీవుడ్, టాలీవుడ్‌ల్లో రెండు భారీ ప్రాజెక్టులపై పని చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సంవత్సరం చివరినాటికి తన తదుపరి చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఎవరు ముందుగా డేట్స్ ఇస్తారనే దానిపైనే ఆయన తదుపరి సినిమా ఆధారపడినట్లు తెలుస్తోంది. మరి ఛాన్స్ నెక్స్ట్ హీరోగా ఎవరు ఫైనల్ అవుతారో కాలమే సమాధానం ఇవ్వాలి.






## L2: ఎంపురాన్ ట్రైలర్: దైవ పుత్రుడే అన్యాయం చేస్తుంటే సైతాన్ ఆడే ఆట!




"దైవ పుత్రుడే అన్యాయం చేస్తున్నప్పుడు సైతాన్ ని కాకుండా ఎవరిని సాయం అడగగలం! " ఈ ఒక్క లైన్ తో థ్రిల్లర్ స్టోరి రక్తి కట్టిస్తోంది. ఈ లైన్‌లో ఎవరి ఊహకు అందని చాలా అర్థం దాగి ఉంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన లూసీఫర్ సీక్వెల్ వస్తోంది అంటే ఆమాత్రం బిల్డప్ ఉండాలి. లూసీఫర్ బ్లాక్ బస్టర్ విజయం సాధించాక నాలుగేళ్లుగా ఈ సినిమాకి సీక్వెల్ తెరకెక్కించేందుకు దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ చాలా చెమటోడ్చారు. అతడు ఈ చిత్రంలో ఒక కీలక పాత్రను పోషించడమే గాక, దర్శకుడిగా 24 శాఖల్ని సమన్వయం చేస్తూ చాలా హార్డ్ వర్క్ చేసారని తాజాగా రిలీజైన ట్రైలర్ చెబుతోంది. ట్రైలర్ నాలుగు నిమిషాల నిడివితో ఆద్యంతం రక్తి కట్టించింది. హిందీ, తమిళం, తెలుగు, కన్నడ ట్రైలర్‌ను విడుదల చేయగా, మలయాళ ట్రైలర్ ఇంకా విడుదల కాలేదు. ఎంపురాన్ 2కి మోహన్ లాల్ -పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన సన్నివేశాలు యూనిక్ నెస్ తో రక్తి కట్టించాయి. ట్రైలర్ ఆద్యంతం అధికారం, దురాశ, ద్రోహం, ప్రతీకారంతో ఆధిపత్యం చెలాయించే ఎంపురాన్ ప్రపంచాన్ని మనకు పరిచయం చేస్తుంది. మోహన్‌లాల్ రక్షకుడైన స్టీఫెన్ నేడుంపల్లిగా ఎదిగే క్రమాన్ని ఈ ట్రైలర్ లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఎంపురాన్ ట్రైలర్ పికె రాందాస్ వాయిస్ ఓవర్‌తో ఇంట్రెస్టింగ్ నోట్ తో ప్రారంభమైంది. తన పిల్లలు తన వారసులు కాదని, తనను అనుసరించే వారు తన పిల్లలనే పంచ్ లైన్ ఆకట్టుకుంటుంది. ఆ తర్వాత జతిన్ రాందాస్ గా టోవినో థామస్‌ను పరిచయం చేసారు. మంజు వారియర్ ప్రియా రాందాస్ తన కుమార్తె తన జీవితంలో ఏకైక ఆశ అంటూ ఎమోషన్ ని రగిలించిన సీన్ రక్తి కట్టిస్తోంది. ట్రైలర్ వీక్షించే కొద్దీ యాక్షన్ మోడ్‌లో రక్తి కట్టించింది. డ్రగ్ మాఫియా.. జిహాదీ గ్రూపులు %ఖ-ూ% (ఖురేష్ అబ్ రామ్) రంగ ప్రవేశంతో ప్రచార చిత్రం మరింత వేడెక్కింది. ట్రైలర్ ప్రారంభమైన దాదాపు ఒక నిమిషం తర్వాత మోహన్ లాల్ మాస్ ఎంట్రీ ఇవ్వడం, అప్పటివరకూ బిల్డప్ షాట్లు రక్తి కట్టించాయి. మోహన్ లాల్ అక స్టీఫెన్ నెడుంపల్లి గురించి తెలుసుకునే కొద్దీ గగుర్పాటుకు గురి చేసే చాలా విషయాలన్నాయి. లాల్ ఎంట్రీకి ముందు గ్రూపులు గ్రూపు రాజకీయాలు చర్చలు రక్తి కట్టిస్తాయి. పృథ్వీరాజ్ స్టైలిష్ అవతార్ లో జాయెద్ మసూద్‌గా కనిపించాడు. ట్రైలర్ ముగింపులో దేవుని స్వంత భూమికి తిరిగి రావాలని కోరుకుంటున్నందున.. మీరు ఎవరు? అనే ప్రశ్న. దానికి ఒకే ఒక్క సమాధానం.. మోహన్ లాల్ తన గంభీరమైన స్వరంతో 'లూసిఫర్' అని అంటాడు!. రాజకీయాలు మాఫియా అంశాలు ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టిస్తున్నాయి. ఇది భారీతనం నిండిన మరో లెవల్ సినిమా అని అర్థమవుతోంది. విజువల్ రిచ్ అంశాలన మరో లెవల్ సినిమా అని అర్థమవుతోంది. విజువల్సాతో రిచ్ అంపృథ్వీరాజ్ ఈ సినిమాని గ్రాండియర్ గా రూపొందించారని ట్రైలర్ చెబుతోంది. %ూ%2- ఎంపురాన్ .. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకుడిగా అరంగేట్రం చేసిన లూసిఫర్‌కి సీక్వెల్. %ూ%2- ఎంపురాన్ మార్చి 27న థియేటర్లలో విడుదల కానుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com